యువగళం స్టిక్కర్ల ఆవిష్కరణ

చిత్తూరు అర్బన్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 6, 7, 8 తేదీల్లో చిత్తూరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు ప్రభు తేజ ఆధ్వర్యంలో పోస్టర్‌ను చిత్తూరు ఎమ్మెల్సీ దొర బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు, ఎక్స్ కార్పొరేటర్ మురుగా, పార్లమెంట్ కార్యదర్శి జీవన్ కుమార్, నగర అధ్యక్షుడు జగన్, నాయకులు రాజకుమార్, గిరీష్, హర్ష పాల్గొన్నారు.

బాబు అంటే బ్రాండ్... జగన్ అంటే జైలు..!

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'బాబుతో పోటీపడి తిరుమల కొండ ఎక్కే దమ్ము జగన్మోహన్‌రెడ్డికి ఉందా? ఎవరు యువకుడో, ఎవరు ముసలోడో తెలిసిపోద్ది.. పరదాలు కట్టుకుని వెళ్లే నీకు, నిత్యం ప్రజల్లో తిరిగే నాకు పోలికా' అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తొమ్మిదోరోజు 'యువగళం' పాదయాత్ర పూతలపట్టు నియోజకవర్గంలోకి వజ్రాలపల్లి విడిది కేంద్రం నుంచి 8 గంటలకు ప్రారంభించారు. 10.15 గంటలకు వంకమిట్టలో మామిడి రైతులతో సమావేశమయ్యారు. 11.10 గంటలకు సదకుప్పంలో దళితులతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం 12.05 గంటలకు గొల్లపల్లిలోని వడ్డెర సామాజికవర్గంతో ముఖాముఖి నిర్వహించారు. 1.40 నిమిషాలకు కొండ్రాజుకాల్వ వద్ద భోజనం చేశారు. 3 గంటలకు అదే ప్రాంతంలో మహిళలతో సమావేశమయ్యారు. 4.50 గంటలకు తడకర గ్రామస్తులతో మాటామంతి జరిపారు. రాత్రి 7.15 గంటలకు తవణంపల్లి విడిదికేంద్రంలో బస చేశారు. బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో భేటీ అయిన నారా లోకేష్ మాట్లాడుతూ ఈడిగలకు ఎటువంటి ఆర్థిక సాయం అందించలేదన్నారు. కల్తీ మద్యం అమ్మకం కోసం జగన్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులను వేధిస్తోందన్నారు. మద్యం షాపుల్లో 25 శాతం కల్లుగీత కార్మికులకు కేటాయించాలన్నారు. 45 ఏళ్లకే బీసీ మహిళలకు పింఛన్ ఇస్తానని జగన్ మోసం చేశాడన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఇచ్చిందే తప్ప ఒక్క గొర్రెపిల్లను ఇవ్వలేదన్నారు. బీసీలకే నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి పాలనలోనేనని అన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన జగన్మోహన్‌రెడ్డి ఒక్క బీసీకైనా ఒక్క లోన్ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు 10 శాతం తగ్గించి 16,500 మందిని జగన్ పదవులకు బీసీలను దూరం చేశారన్నారు. విదేశీ విద్యా పథకం రద్దు చేసి బీసీలను మోసం చేశారన్నారు.

తడిచెత్త సహజసిద్ధ ఎరువు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

తడిచెత్త నుంచి విండ్రోకంపోస్టు (సహజసిద్ధ సేంద్రియ ఎరువు) తయారీకి నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది. మంగసముద్రం హౌసింగ్ కాలనీ వద్ద విశాలమైన డపింగ్ యార్డు వద్ద షెడ్లను నిర్మించిన నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో సేకరిస్తున్న తడి చెత్తను ఒక్కచోటకు చేర్చి సేంద్రియ ఎరువుల తయారీకి పూనుకుటోంది. రోజుకు 30 టన్నుల మేరకు సహజసిద్ధమైన ఎరువును తయారు చేయాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.

ఇలా తయారు చేసిన సహజ సిద్ధమైన ఎరువులను చిత్తూరు రూరల్, యాదమరి, ఐరాల, తవణంపల్లి, గుడిపాల వంటి ప్రాంతాల నుండీ రైతులు కొనుగోలు చేస్తున్నారు. సహజ సిద్ధమైన ఎరువుల వాడకం వల్ల మంచి దిగుబడి వచ్చే అవకాశముందని రైతులు చెబుతున్నారు. మరో వైపు ఆర్గానిక్ కూరగాయలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండటంతో తడిచెత్త ద్వారా తయారు చేసిన ఎరువులను కొనుగోలు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. నగరంలో రోజుకు 160 టన్నుల చెత్త విడుదలవుతోంది. ఇందులో 90 మెట్రిక్ టన్నులు తడిచెత్త, 70 మెట్రిక్ టన్నులు పొడి చెత్తను పారిశుధ్య కార్మికులు డపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. గ్రీన్ ట్రైబ్యునల్ పట్టణీకరణలో భాగంగా క్లాప్ మిత్రల ద్వారా ఆటో రిక్షాల్లో ఇంటింటా చెత్త సేకరణ చేపట్టారు. తడిపొడి చెత్తను వేరుగా సేకరిస్తున్నారు. నగర కమిషన్ కంపోస్టు యార్డు నిర్వహనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో సేంద్రియ ఎరువులతో కంపోస్టు యార్డు ఆవరణంలో కూరగాయల సాగుకు ఉపక్రమించారు.

తయారీ ఇలా..

ఇంటింటా చెత్త సేకరణలో భాగంగా తడి చెత్తను కంపోస్టు యార్డుకు తరలించి వివిధ ప్రకియల్లో నిల్వ చేస్తారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిమెంటు తొట్టేళ్లో తడిచెత్తను పేర్చి మధ్యలో మందులు చల్లుతూ తిరగేస్తు మగ్గబెడతారు. క్రమంగా నీటిని స్ప్రే చేయడం వల్ల కుళ్లి సేంద్రియ ఎరువు తయారు చేస్తారు. కూరగాయల వ్యర్థాలు, చికెన్, మటన్ వ్యర్థాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థలు ఇవన్నీ ఎరువుల తయారీకి ఉపయోగపడతాయి.

ప్రజల సహకారం అవసరం

తడిపోడి చెత్తను వేరుగా అందించి నగర పాలక సంస్థకు అభివృద్ధికి సహకరించాలి. ఇంటింటా చెత్త సేకరణలో భాగంగా ప్రతి కుటుంబానికీ మూడు రకాల డస్ట్‌బిన్స్ (చెత్త నిల్వ డబ్బాలు) ఉచితంగా నగర పాలక సంస్థ అందించింది. ఇందులో పచ్చరంగు డబ్బాల్లో తడిచెత్త, ఎరుపు రంగు డబ్బాల్లో పొడిచెత్త, బ్లూ రంగు డబ్బాల్లో పగిలిన సీసాలు, అద్దపు ముక్కలు, ప్లాస్టిక్ కవర్లు వంటివి వేరు వేరుగా అందించాలి. ఇలా వేరు వేరుగా అందించడం ద్వారా పారిశుధ్య కార్మికులు తడి చెత్తను వేరుగా సేకరించి కంపోస్టు యార్డులో ఎరువుల తయారీకి సులువుగా ఉంటుంది. ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయడం మానుకోవాలి. ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అంటువ్యాధులు ప్రభలే అవకాశం తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సహజ సిద్ధమైన ఎరువుల తయారీకి ప్రజల సహకారం ముఖ్యం. **నగర కమిషనర్, డాక్టర్ జే. అరుణ.**

మాతా శిశు మరణాల శాతం తగ్గించాలి

అలసత్వం వీడి వైద్య సేవలందించండి :కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలోమాతా శిశు మరణాల శాతం తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ యం.హరి నారాయణన్, స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలె క్టర్ అధ్యక్షతన జిల్లా లో 2022 ఏప్రిల్ నుండి 2023 జనవరి వరకు జరిగిన ప్రసూతి మరణాలకు సంబంధించి సంబంధిత మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం,ఆశా, అంగ న్వాడీ వర్కర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు, శిశువుల ఆరోగ్య పరిస్థితి ని బట్టి ఇతర ఆసుపత్రికి రెఫర్ చేయవలసి వచ్చినా కాలయాపన చేయకుండా నేరుగా అధునాతన వైద్య సేవలు అందించే ఆసుపత్రికి పంపి వారికి సత్వరమే వైద్య సేవలు అందే లా చర్యలు చేపట్టాలని తెలిపారు.. తద్వారా మాతా శిశు మరణాలను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు అవసరమై న వైద్య సేవలుసత్వ రమే అందించేందుకు ప్రభుత్వం వైద్య రం గం లో అనేక సంస్క రణలు చేపట్టి ఆస్ప త్రులలో మౌలికసదు పాయాల కల్పన, డాక్టర్లు, ఇతర సిబ్బం ది నియామకం చేపడుతున్నామన్నారు. గర్భవతులుగా ఉన్న సమయం లో వారికి అవసరమైన పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించడం తో పాటు రక్త హీనత లేకుండా సుఖప్రసవం జరిగేలా తీసు కోవ లసిన జాగ్రత్తల పై తగు

హైరిస్క్ గర్భవతుల పై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో భాగంగా ప్రసూతి మరణాలకు సంబంధించిన కేసుల వివ రాలను సంబంధిత డాక్టర్, ఎఎన్ఎం, ఆశ అంగన్వాడి కార్యకర్త లతో సమీక్షించారు. ఈ సమావేశం లో డి ఎం అండ్‌హెచ్ ఓ డా. ప్రకాశం, డి సి హెచ్ ఎస్ డా.నాయక్, డి ఐ ఓ డా.రవి రాజు పాల్గొన్నారు.

పాత వాహనాల వేలం

చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ వాహనాల షెడ్ ప్రాంగణంలో ఉన్న పాత వస్తువులకు శనివారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. నీటి సరఫరాకు సంబంధించి పాత మోటర్లు, పాత ట్యూబ్లైట్ ఫ్రేములు, వివిధ రకాల పాత వస్తువులు, పాత చెక్క సామాగ్రి, తుప్పు పట్టిన ఇతర ఇనుప సామాగ్రిని శనివారం కార్యాలయంలోని సమావేశ మందిరంలో వేలంపాట నిర్వహించారు. వేలంపాట కోసం ముందుగా 25 మంది నగదు చెల్లించి షెడ్యూల్ పొందగా, 21 మంది డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నట్లు ఎంఈ ధనలక్ష్మీ తెలిపారు. పాత వస్తువులకు తూకం ద్వారా మొదటి ప్రారంభ విలువ రూ.25,66,074 లక్షలుగా నిర్ణయించి వేలంపాట నిర్వహించారు. చివరగా బాలాజీ లక్ష్మీ మెటల్ మార్ట్ వారు రూ.25,97,074 లక్షలతో హెచ్చు పాటదారుగా నిలిచారు. కార్యక్రమంలో నగర మేయర్ ఎస్.అముద, సహాయ కమిషనర్ గోవర్ధన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ ఆర్. చంద్రశేఖర్, సహదేవన్, డీఈ వెంకట ప్రసాద్, ఎంఈలు శ్రీలత, వెంకటరత్నం, రవీంద్ర, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లను అరికట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగోట్లను అరికట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు అన్నారు. పుత్తూరు సిఐటియు కార్యాలయంలో ప్రజాసంఘాల సమావేశం భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమ ఓట్లను అరికట్టాలన్నారు. డబుల్ ఎంట్రీ ఉన్న ఓట్లను ఇప్పటికే అనేకసార్లు ఎన్నికల కమిషనర్‌కు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఉద్యోగ కార్మిక హక్కుల కోసం పోరాడే అభ్యర్థులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డిలను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.వెంకటేష్, మహేష్, లక్ష్మణ్‌మూర్తి, వెంకటేష్, యాసిన్‌బాష, పురుషోత్తం, నరసింహులు పాల్గొన్నారు.

బలిజభవన్‌ను పరిరక్షించాలి

తిరుపతి టౌన్ : తిరుపతి నరసింహతీర్థం రోడ్డులోని బలిజభవన్‌ను పరిరక్షించాలని బలిజ జెఏసి అధ్యక్షులు నీలం బాలాజీ, కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ అద్వర్యంలో కలెక్టర్ వెంకటరమణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభదశలో ఆగిపోయిందని, కబ్జాదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అసాంఘికశక్తులకు అనువుగా ఉన్న ఈ ప్రాంతాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరుణానిధి, ఆళ్వారు మురళి, బెల్లంకొండ సురేష్, రాజురాయల్, మోహన్ పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల ధర్నా

చిత్తూరుఅర్బన్: ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఫేషియల్ యాప్‌ను రద్దు చేసి పెండింగ్ వేతనాలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతృత్వంలో ధర్నా నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్లకు ముఖఆధారిత హాజరు పెట్టడం ఏంటని ప్రశ్నంచారు. అంగన్వాడీలు చిన్న పిల్లలకు విద్యతో పాటు అనేక సేవల్లో భాగస్వాములు కావాల్సి వస్తోందన్నారు. గర్భిణులు ప్రసవ సమయంలో ప్రసవం కోసం ఆసుపత్రులకు తీసుకుపోవాలని అలాగే గ్రామ సర్వే ఇలా అనేక విధులు నిర్వహించాల్సి వస్తోందన్నారు. పనికి తగ్గ పారితోషకం చెల్లించాలని దీర్ఘకాలికంగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా కొత్తకొత్త జీవోలను తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నించడం సరికాదన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేది సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాకు పూనుకుంటున్నట్లు తెలిపారు. ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ నాయకులపై హత్యాయత్నం కేసులా..?

చిత్తూరుఅర్బన్: యువగళం పాదయాత్రను అడ్డుకొనేలా తెలుగుదేశం నేతలపై హత్యాయత్నం కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సురేంద్రకుమార్, ఎంఎల్‌సి దొరబాబు తెలిపారు, నారా లోకేష్‌తో పాటు మాజి మంత్రి అమరనాథరెడ్డి, నాని, దీపక్‌రెడ్డిపై కేసులు పెట్టడాన్ని తెలుగుదేశం తీవ్రంగా ఖడిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలనుద్దేశించి లోకేష్ మాట్లాడితే తమ ప్రభుత్వ వైఫల్యాలు , అరాచకాలు , అవినీతి తదితర విషయాలు బయటకు వచ్చి తమ పునాదులు కదులుతాయనే భయంతోనే ఆంక్షల పేరిట ఆయనను ప్రజల మధ్య మాటలాడనీయకుండా ప్రచార రథాలు సీజ్ చేయడం , మైక్ కనెక్షన్లు తొలగించడం చేశారని తెలిపారు. చర్యలను ప్రశ్నించిన స్థానిక టిడిపి ముఖ్య నాయకులపై పోలీసు ల పై హత్యాయత్నం అని ఐపీసీ 307 సెక్షన్ కింద అక్రమ కేసు పెట్టడం , నారా లోకేష్ , అమరనాథ రెడ్డి , పులివర్తి నాని , ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి ల పై ఐపీసీ 353 సెక్షన్ ల కింద కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు.

సేవా భావం చాటుకున్న వాలంటీర్

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: తన వార్డులో ప్రతి నెలా పెన్షన్ తీసుకొనే వృద్ధురాలు ఈనెల పెన్షన్ తీసుకోవడానికి రాకపోవడంతో ఎందుకు రాలేదని విచారించిన 20వ డివిజన్ వాలంటీర్ బెంజిమెన్ పెన్షన్ పొందే వృద్ధురాలు అనారోగ్యంతో తమిళనాడు రాష్ట్రం కొలత్తూరు విల్లవాకం గ్రామంలో ఉంటోందని తెలుసుకొని తన స్వంత ఖర్చులతో తమిళనాడు వెళ్లి వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్ డబ్బులను అందించి సేవా భావం చాటుకున్నాడు.

'అధికార' కుమ్ములాట..!

పజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రజా'దృష్టి'

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఠా కుమ్ములాట తారాస్థాయికి చేరింది. మొన్నటివరకూ అంతర్గతంగా విభేదాలు నడిచాయి. అయితే ఆధిపత్యపోరు ఇటీవల బహిర్గతమై 'నువ్వా..నేనా' అనే స్థాయికి వెళ్లింది. దీంతో వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఈ ముఠా కుమ్ములాట తలనొప్పిగా మారింది. కరవమంటే కప్పకు కోపం.. వదలమంటే పాముకు కోపం' అన్న చందంగా తయారయ్యింది. గత మూడున్నరేళ్లుగా ఆర్‌కె రోజా, పెద్దిరెడ్డి, నారాయణస్వామి వర్సెస్‌గా జిల్లాలో గ్రూప్ రాజకీయం నడిచింది. తాజాగా వెంకటగిరి నియోజకవర్గంలో ఆనం రాంనారాయణరెడ్డి మంత్రి పదవి ఇవ్వలేదన్న కోపంతో లోలోన పార్టీ తప్పిదాలను కార్యకర్తలకు చెప్పేవారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు వేదికగా రెండు గ్రూపులుగా విడిపోయి అభివృద్ధిపై చర్చించేవారు. ఇటీవల ఒక్కసారిగా ఆనం రాంనారాయణరెడ్డి బహిర్గతమయ్యారు. సంక్షేమ పథకాలు పార్టీని గెలిపించలేవని, అభివృద్ధే ధీటుగా ఉంటుందని జగన్ తెలుసుకోలేకపోయాడంటూ విమర్శలను బహిరంగంగానే చేయడం ప్రారంభించారు. దీంతో ఆనంకు చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. మరింత రెచ్చిపోయిన ఆనం మార్చి నెలలో తన భవిష్యత్ రాజకీయాలను ప్రకటిస్తామని చెప్పడంతో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి అన్న కొడుకు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని నియోజకవర్గ పగ్గాలిచ్చారు. దీంతో ఆనం ఒక్కసారిగా మండిపడ్డారు. 'పొమ్మనలేక పొగబెట్టడం అంటే ఇదే' అంటూ నెల్లూరులో రూరల్ ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి అసంతృప్తిని వెళ్లగక్కారు. ప్రస్తుతం ఆనం రాంనారాయణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఒక్కటయ్యారు. ఈ నేపథ్యంలోనే నేదురుమల్లి వర్గీయులు ఆనం కటౌట్లను తగలబెట్టారు. 'రండి తేల్చుకుందాం' అంటూ సవాల్, ప్రతిసవాల్ విసురుకుంటూ ఉన్నారు. ఇదిలా ఉండగా మంత్రులు ఆర్‌కె రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మధ్య 'పగ' అలానే ఉంది. తాజాగా లలితా జ్యూయలర్ షోరూం ప్రారంభోత్సవానికి పెద్దిరెడ్డి వెళ్లిన తరువాత ఆర్‌కె రోజా రావడం గమనార్హం. ప్రతి ప్రారంభోత్సవంలోనూ ప్రోటోకాల్ ప్రకారం ఇద్దరూ రావాల్సి ఉండగా ఒకరు వెళ్లిన తరువాత మరొకరు వస్తుండటం గమనార్హం. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో ముఠా కుమ్ములాటలు ఈ విధంగా ఉండగా, తాజాగా టిడిపి యువనేత నారా లోకేష్ 'నెల్లూరు నుంచే జగన్ పతనం మొదలయ్యింది' అని విమర్శించడం గమనార్హం.

ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ పునఃప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా భార్యాభర్తల సమస్యలను పరిష్కరించడమే కుటుంబ సలహా కేంద్రం ముఖ్య ఉద్దేశ్యమని అనంతపురం రేంజి డిఐజి ఎం.రవిప్రకాష్ అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తిరుపతి బాలాజీ కాలనీ పోలీసు క్వార్టర్స్ భవనంలో ఏర్పాటు చేశామన్నారు. దిశ పోలీసు, శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఉమ్మడి సలహా కేంద్రమని తెలిపారు. బాలాజీ కాలనీ పోలీసు క్వార్టర్స్ భవనంలో కుటుంబ సలహా కేంద్రాన్ని డిఐజి రవిప్రకాష్, జిల్లా ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డిలు పూజలు చసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డిఐజి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం ప్రకారం దేశంలో కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదని, ఆ గొప్పతనాన్ని గురించి ఇరువురి కుటుంబ సభ్యులకు వివరిస్తూ వారిని తిరిగి నిజ జీవితంలో కలిపే సిద్ధాంతం ఆధారంగా ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. కుటుంబంలో భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలతో ప్రారంభమై, అది మనస్పర్ధలతో విడాకుల వరకు వెళుతున్నాయన్నారు. సరైన సలహాలు లేక, కౌన్సిలింగ్ ఇచ్చేవారు లేక జీవితాలు అంధకారం అవుతున్నాయన్నారు. ఈ కేంద్రానికి ప్రాముఖ్యత ఇస్తూ ఈ కమిటీలో పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం నుంచి ఇద్దరు శాశ్వత అధ్యాపకులు, రాస్ ఎన్జీవో, లాయర్, సేవాదళ్ అనే లోక్ అదాలత్‌నుంచి సభ్యులు, వైద్యులు, మానసిక వైద్యులు, అడ్వకేట్లు నిపుణులైన సభ్యులుగా ఉంటారన్నారు. దిశ పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల్లో 80 శాతం నుంచి 90 శాతం వరకూ సత్వరమే రాజీ చేసి పరిష్కరిస్తున్నారన్నారు. మొండికేసుల విషయంలో మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదవుతుందని తెలిపారు. వారంలో అన్ని రోజులూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు అడ్మిన్, కులశేఖర్ శాంతిభద్రత, విమలకుమారి క్రైం, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ తనిఖీ

స్పెషల్ బ్రాంచి అండే జిల్లా పోలీసు శాఖకు కళ్లు, చెవులు లాంటిదని డిఐజి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా స్పెషల్ బ్రాంచి, డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్ బ్యూరోలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శాఖ అతి ముఖ్యమైన సమాచార వ్యవస్థ. జిల్లాలో జరిగే అనుకోని బంద్ లు, ధర్నాలు, రాస్తారోకోలు, పాస్పోర్ట్ వెరిఫికేషన్, అసాంఘిక కార్యకలాపాలు, రాజకీయపరమైన అంశాలపై ముందస్తు సమాచారం సేకరించి శాంతి భద్రతల పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఎన్నికలు రాబోతున్న సందర్భంలో బాగా కష్టపడి పనిచేసి ఎస్పికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరావు పరిపాలన, ఏవో కిషోర్ కుమార్ ఎస్బి డిఎస్పి సురేందర్ రెడ్డి, సీఐలు రామకష్ణ చారి, శ్రీనివాసులు, డి.సి.ఆర్.బి. సిఐ చంద్రశేఖర్ పిళ్ళై పాల్గొన్నారు.

ఐసర్ డైరెక్టర్ కెఎన్.గణేష్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



భారతదేశంలో సైన్స్ పరిశోధనలపై విస్తతంగా సేవలు అందిస్తున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్(ఐసర్) డైరెక్టర్ కెఎన్ గణేష్‌ను శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్యం అరవింద్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలను బాహ్య ప్రపంచానికి తెలపడానికి శక్తివంచన లేకుండా ఐసర్ డైరెక్టర్ గణేష్ పని చేస్తున్నారన్నారు. ఇంతటి గొప్ప వ్యక్తిని భారత ప్రభుత్వం పద్మశ్రీ తో సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రాబోవు రోజుల్లో ప్రజలకు ముందస్తు సమాచారాలు తెలియడానికి సైన్స్ పరిశోధనలు ఎంతగానో ఉపకరిస్తాయని, ఈ విషయంలో ఐసర్ డైరెక్టర్ గణేష్ ఎంతో ముందు చూపుతో ఆలోచిస్తారని అన్నారు. ఐసర్ డైరెక్టర్, పద్మశ్రీ పురస్కార గ్రహీత కెఎన్. గణేష్ మాట్లాడుతూ ఐసర్ లాంటి కేంద్ర విద్యాసంస్థ ఈ ప్రాంతంలో నెలకొల్పడానికి శ్రీరామ కళాశాల యాజమాన్యం ఎంతగానో సహాయ సహకారాలు అందించిందని, శ్రీరామ కళాశాలలో జరిగే పరిశోధనలకు తప్పకుండా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఐసర్ రిజిస్ట్రార్ డాక్టర్ సిపి. మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం

ప్రజాశక్తి-సోమల: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగరాజు, ఏపీవో దినకర్ అన్నారు. నెల్లిమంద పంచాయతీ పాలేటమ్మ ఆలయం వెనుక భాగాన రూ.20 లక్షలతో చేపట్టిన అమత్ సరోవర్ పనులను శనివారం ఎంపీడీవో నాగరాజు పరిశీలించి కూలీలకు పలు సూచనలను చేశారు. రానున్న రెండు నెలలపాటు కూలీలు వంద రోజులు పూర్తి చేసుకోవాలని.. ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగియనుందని సూచించారు. ఏప్రిల్ నుంచి కొత్త పని దినాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాదిలోపు గృహనిర్మాణాలు పూర్తి

ప్రజాశక్తి-సోమల: పంచాయతీ పరిధిలో జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టిన గృహ లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్ కోరారు. శనివారం సచివాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పంచాయతీ పరిధిలో .గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారుల వద్దకు వెళ్లి ప్రస్తుతం నిర్మాణాలు ఏ స్టేజిలో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఉగాదిలోపు నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ప్రచార రథం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: యువగళం యాత్రకు అనుమతి లేదని పలమనేరులో వాహనమెక్కి ప్రచారం చేసినందుకు వాహనాన్ని సీజ్ చేశారు. అలాగే బంగారుపాళ్యంలో సభకు అనుమతి లేదని నివారించి వాహనాన్ని అక్కడ ఆపకుండా పక్కకు తీసుకెళ్లారు. ఇది గమనించిన తెలుగుదేశం నాయకులు సమీపంలోని భవనం పైకెక్కి సమావేశాన్ని జరపడంపై ప్రచార స్పీకర్లు ఉన్న వాహనాలను సీజ్ చేసి గంగవరం పోలీస్ స్టేషన్ తరలించారు. పలువురు తెలుగుదేశం నాయకులపై కేసులు నమోదు చేశారు.

కాశీవిశ్వేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ, ఆలయ ఛైర్మన్‌తో పాటు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-పుంగనూరు: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ చర్యలు సమర్థవంతంగా ఎదుర్కోవాలని లీడింగ్ ఫైర్‌మెన సుమన్ అన్నారు. స్థానిక నక్కబండలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఎలా వాటిని నిరోధించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

కనక దుర్గమ్మ సేవలో కుమారస్వామిరెడ్డి

ప్రజాశక్తి-విజయపురం: మండలంలోని మిట్టూరులో వెలసిన కనకదుర్గాదేవి ఆలయ మహా కుంభాభిషేక వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అమ్మవారి సేవలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా సోదరుడు కుమారస్వామిరెడ్డి, నాయకులు చిలకం మురళీకష్ణ, మండల అధ్యక్షులు గోపీనాథ్, శివరాజు, శేఖర్ రాజు , ప్రతాప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయపురం తహశీల్దారుగా వెంకట్రాయులు

ప్రజాశక్తి-విజయపురం: విజయపురం తహశీల్దారుగా వెంకట్రాయులు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో పుంగనూరు తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై విజయపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఘనంగా కావమ్మ, మారయ్యల ఉత్సవాలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక కార్వేటినగరం రోడ్డులోని కావమ్మ మారయ్య తిరణాలలో శనివారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పాల్గొన్నారు. ఆలయంలో అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మధుబాబు, ఉమామహేశ్వర్, సత్య, కౌన్సిలర్లు రాధా, భానుమతి, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రాష్ట్ర అభివద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం అవుతుందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బండకిందపల్లి, పెద్దగొట్టిగల్లు, బొమ్మయ్యగారిపల్లి, రొంపిచెర్ల గ్రామ పంచాయతీలలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎనలేని కషి చేస్తున్నారన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సహకారంతోనే నియోజకవర్గం ఎన్నడూ లేనివిధంగా అభివద్ధి చేయడం జరిగిందన్నారు. దీన్ని దష్టిలో ఉంచుకొని ప్రజలందరూ రాష్ట్ర ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. 2019 ఎన్నికల్లో మాదిరిగానే రాబోవు 2024 ఎన్నికల్లో కూడా అత్యధిక మెజారిటీ సీట్లతో గెలిపించి సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అఖండ మెజారిటీ సీట్లతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. పేదల సంక్షేమమే పరమావధిగా భావిస్తూ ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. నియోజక వర్గ ప్రజల ఆదరణ మరువలేనని అన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో ఆదరించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా తన దష్టికి తీసుకురావాలని కోరారు. నియోజవర్గంలోని ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందడం సంతోషంగా ఉందన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలు వారి అభిమానాన్ని సంతోషంగా మంత్రి వద్దకే వచ్చి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలుపుతున్నారు. పల్లెబాట కార్యక్రమంలో పూలబాట వేసి ప్రజలు మంత్రికి గ్రామాల్లో స్వాగతం పలుకుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచర్ల మండలాల్లో పల్లెబాట కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. మొత్తం 23 రోజుల్లో 884 పల్లెలు సందర్శించి ప్రజలను పలకరించడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లా లక్ష్మీ, సర్పంచ్ లు ఇబ్రహీం ఖాన్, అన్వర్ బాషా, రాచపల్లి సుష్మ, జీవలత, ఎంపీటీసీలు లక్ష్మీ కమలాకర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కోటా వెంకటరమణ, డాక్టర్ శ్రీనాథ్, సలీంబాషా, కమలాకర్ రెడ్డి, హరికృష్ణా రెడ్డి, యుగంధర్ రెడ్డి, యర్రంరెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటరమణా రెడ్డి, శ్రీనాథ నాయుడు, సుబ్రమణ్యం, విజయ భాస్కర్ రెడ్డి, సదాశివ రెడ్డి, గెరిగ నాగరాజ, చిన్ననాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-పలమనేరు: వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామంలోని అన్ని కుటుంబాలకు తెలియజేసే బాధ్యతను గహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు తీసుకోవాలని పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ తెలిపారు. శని వారం పలమనేరు మున్సిపాలిటీకి సంబంధించి నూతనంగా ఎంపిక కాబడిన గృహ సారథులు, వాలంటీర్లతో పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పొడవునా ప్రజలకు కావాల్సిన వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాదరణ పొందుతున్నారన్నారు. నవరత్నాలు పేరుతో సీఎం ప్రతి ఇంటికి సుమారు రూ.లక్ష విలువైన పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రజల చెంతకు నేరుగా ప్రభుత్వాన్ని తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు వాలంటీర్లకు పోటీకాదనే విషయం గుర్తించుకోవాలన్నారు. నాయకుడు అవసరం లేని సమాజాన్ని జగన్‌మోహన్‌రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర, మురళీకృష్ణ, వైస్ ఛైర్మన్లు ఛాన్మా కమాల్ బాషా, కిరణ్ కుమార్, వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్ , సింగిల్ విండో ఛైర్మన్ రఘు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ , సీనియర్ నాయకులు మండి సుధా తో పాటు కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. శనివారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 బాలబాలికల వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రతిఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకుని గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ప్రోత్సాహించారు. అనంతరం స్కూల్ గేమ్స్ సెక్రటరీస్ బాబు, సురేష్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ -14 విభాగం వాలీబాల్ పోటీలకు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని, జిల్లా స్థాయిలో జరుగుతున్న పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నరసరావుపేటలో జరగబోవు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహనమురళీ, హెచ్‌ఎం వైవీ వసుమతీదేవీ, పీఈటీలు పాల్గొన్నారు.

క్యాన్సర్ తొలిదశలో గుర్తిస్తేనే ఫలితం

ప్రజాశక్తి-ఎస్‌ఆర్‌పురం: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గౌరీ 49. కొత్తపల్లి మిట్ట ప్రధాన వాణిజ్య కూడలిలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ క్యాన్సర్ తొలి దశలో అలసట, ఆకలి తగ్గడం, మూత్ర విసర్జన సమయంలో నెప్పి, మూత్రంలో రక్తం, రొమ్ము, శరీరంలోని ఇతర భాగాలలో గట్టిపడటం వంటి లక్షణాలు ఉంటాయని అన్నారు. ఆడవారిలో రొమ్ము, గర్భసంచి క్యాన్సర్ పై అవగాహన అవసరం అని, ధూమపానం, మద్యపానంతో క్యాన్సర్ వస్తాయని తెలిపారు. క్యాన్సర్ తొలి దశ లో గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది సీహెచ్‌వో కవిత, హెల్త్ సూపర్వైజర్ జాన్సీ రాణీ, ఏఎన్‌ఎం వరలక్ష్మి, ఆశ వర్కర్ పునీత, ఉపాధ్యాయులు షణ్ముగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలంటే దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గుట్కా, పొగాకు, మద్యపానం అధిక దురలవాట్ల కారణంగా క్యాన్సర్ వ్యాధి వస్తుందని తెలిపారు. చిన్న వయసులో పెళ్లి చేసుకుని సంతానం కలిగే చిన్నపిల్లలకు ఈ వ్యాధి సక్రమించే అవకాశం ఉందని.. వారతత్వం ద్వారా కూడా వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా హెలెన్

ప్రజాశక్తి-సత్యవేడు రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా డాక్టర్ హెలెన్ నియమితులయ్యారు. శనివారం ఆమె స్వగహంలో సత్యవేడుకు చెందిన నాయకులు పరమశివమ్(బాషా) మాజీ ఎమ్మెల్యే హేమలతను, నూతనంగా నియమితులైన హెలెన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులను ప్రతిఒక్కరినీ కలుపుకొని ప్రజల సమస్యలపై పోరాటం చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకృష్ణ తీర్థ ముక్కోటికి విస్తృత ఏర్పాట్లు



ప్రజాశక్తి-తిరుమల: మాఘ పౌర్ణమి సందర్భంగా ఫిబ్రవరి 5న తిరుమల రామకృష్ణ తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తత ఏర్పాటు చేయాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు నిర్ణయాలు తీసుకున్నారు. పాపనాశనం పరిసరాలలో తగినంత పార్కింగ్ స్థలం లేనందున ప్రైవేట్ వాహనాలు మరియు టాక్సీలను గోగర్భం డాం వద్ద నుండే అనుమతించరు. భక్తుల రవాణాకు ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సు చొప్పున మొత్తం 30 ఆర్టీసీ బస్సులను నడపనున్నారు. ఉదయం 5 గంటల నుంచి రామకష్ణ తీర్థం ముక్కోటికి వెళ్లే భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు అందిస్తారు. భక్తుల భద్రతను పర్యవేక్షించేందుకు చలువ బండ పాయింట్ నుంచి రామకృష్ణ తీర్థం వరకు ప్రతి 15 మీటర్లకు విజిలెన్స్, పోలీస్, ఫారెస్ట్ నుంచి ఒకరిని కేటాయింపు. గుండె సంబంధిత వ్యాధులు, ఆస్తమా, స్థూలకాయం, రక్తపోటు ఉన్న భక్తులు, ట్రెక్కింగ్ చేయరాదు. పాపవినాశనం, చలువబండ, రామకృష్ణ తీర్థ ముక్కోటి వద్ద మూడు వైద్య బందాలు సిద్ధం. మధ్యాహ్నం 12 గంటల తర్వాత పాప వినాశనం నుండి రామకష్ణ తీర్థ ప్రవేశం మార్గం మూసివేయబడుతుందని నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో ఎస్‌ఈ జగదీశ్వర్‌రెడ్డి, జీఎం ట్రాన్స్‌పోర్ట్ శేషారెడ్డి, డీఈవోలు హరీంద్రనాథ్, సెల్వం, ఆరోగ్య విభాగం అధికారిని డాక్టర్ శ్రీదేవి, అదనపు ఎస్పీ మునిరామయ్య, వీజీవో బాలిరెడ్డి, టీటీడీ, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అవగాహన కల్పించండి

ప్రజాశక్తి-యాదమరి: ఆరిమాకులపల్లి గ్రామంలో విషజ్వరాలపై యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. శనివారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో అక్కడికి చేరుకున్న సిహెచ్‌ఓ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకుంటే దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమల వ్యాప్తితోనే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన జ్వరాలు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో ఆరిమాకులపల్లి గ్రామంలో ఓ వ్యక్తికి మలేరియా జ్వరం రావడంతో ప్రతి మూడు నెలలకు ఓసారి గ్రామం మొత్తం ప్రజలకు మలేరియా పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మిడ్ లెవెల్ హెల్త్ సూపర్వైజర్ సుస్మిత, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ప్రియ కుమారి, ఆశా కార్యకర్తలు భువనేశ్వరి, రమాదేవి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

ప్రజాశక్తి-పాలసముద్రం: ప్రకతి వ్యవసాయంతో పంటల సాగు చేయడంతో రసాయనాలు వాడకం ఉండదని జీవామతంలో కషాయాలతో రైతులు సాగు చేసిన పంటలకు చీడపీడలను నివారించవచ్చని చిత్తూరు డీపీఎం వాసు తెలిపారు, శనివారం రైతు భరోసా కేంద్రంలో రైతులకు సర్పంచ్ గాలి మహేష్ బాబు సమీక్షంలో జీవామతంతో కషాయం తయారు చేయు విధానంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. డీపీఎం వాసు మాట్లాడుతూ రైతులు ప్రకతి వ్యవసాయంలో చీడపీడలు నివారించాలంటే జీవామతం పిచికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు వనజ, రైతులు పాల్గొన్నారు.

ఎస్టీలకు సింధూర్ సంస్థ చేయూత

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: ఎస్టీ కుటుంబాలకు నిత్యావసర సరుకులను సింధూర్ స్వచ్ఛంద సంస్థ చేయూతతో అందించడం అభినందనీయమని తహశీల్దార్ ఇన్బనాధన్ అన్నారు. చిత్తూరు నగరానికి చెందిన రీడ్స్ సంస్థ ఆర్థిక సహకారంతో గంగాధర నెల్లూరు మండలం కలిజవేడు పంచాయతీ కె. వెంకటాపురం దళితవాడకు చెందిన సింధూర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో మండలంలోని తూగుండ్రం పంచాయతీ దాసరపల్లి గిరిజన కాలనీలో ఒక్కొక్క కుటుంబానికి రూ.2 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను 40 కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళీ, వైసీపీ నేత కేశవులు, ప్రజలు పాల్గొన్నారు.

కత్తితో దాడి.. వ్యక్తికి గాయాలు



ప్రజాశక్తి-గుడిపల్లి: అనగర్లపల్లి గ్రామానికి చెందిన రాజప్ప(38)పై పాత అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్(22) పాత కక్షలతో కత్తితో దాడి చేయడంతో రాజప్ప మోచేయిపై తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పీఈఎస్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

షాక్‌తో వార్డెన్ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి - గూడూరు: గూడూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్ విద్యార్థి శనివారం ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా.. ఆ విషయం తెలుసుకున్న వార్డెన్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. పులివెందలకు చెందిన విద్యార్థి ధరణేశ్వరరెడ్డి నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుకుంటూ హాస్టల్‌లో ఉంటున్నాడు. శనివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో విద్యార్థులు విషయాన్ని వార్డెన్ శ్రీనివాసులునాయుడుకు తెలిపారు. షాక్‌తో వార్డెన్ గుండె ఆగిపోయింది. చికిత్స పొందుతూ వార్డెన్ మృతిచెందాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

ఎంపీటీసీ సభ్యురాలి మృతి

ప్రజాశక్తి-వి.కోట: మండల పరిధిలోని ఎస్ బండపల్లి, ఓగు సెగ్మెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న వైసిపి ఎంపిటిసి సభ్యురాలు చంద్రమ్మ (60) ఆకస్మికంగా శనివారం మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని...

ప్రజాశక్తి-పలమనేరు: గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మతిచెందిన సంఘటన శనివారం పలమనేరు - పుంగనూరు జాతీయ రహదారిలోని మదర్ థెరిసా కళాశాల సమీపంలో చోటుచేసుకుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయీం ఆలీ తెలిపారు. శనివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని మతి చెందిన జింకను స్వాధీనం చేసుకుని పలమనేరు ఫారెస్ట్ కార్యాలయంలో పోస్ట్ మార్టం నిర్వహించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో చిట్టిబాబు...



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: విద్యుదాఘాతంతో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు మతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. గంగాధర నెల్లూరు మండలం వీరక నెల్లూరు దళితవాడకు చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు చిట్టిబాబు(44) వెదురుకుప్ప మండలం దేవళంపేట హైస్కూల్లో ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ గా పనిచేస్తున్నారు. అయితే వీరకనెల్లూరు దళితవాడలో ఇంటి వద్ద ఆయన శుక్రవారం రాత్రి స్నానం చేసుకుని తుడుచుకుంటున్న సమయంలో టవల్ ఇంటి ముందున్న కమ్మీపై ఆరేయగా విద్యుత్ షాక్‌కు గురై మతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమృత్ సరోవర్‌తో చెరువుల అభివృద్ధి

ప్రజాశక్తి-పులిచెర్ల: అమృత్ సరోవర్ పథకంతో చెరువులు అభివృద్ధి చేసుకోవచ్చని ఉపాధి హామీ పథకం స్టేట్ డైరెక్టర్ చిన్న తాతయ్య తెలిపారు. పులిచెర్ల పంచాయతీ పరిధిలో అమత్ సరోవర్ పథకం ద్వారా చేపడుతున్న దాసరికుంట పూడికతీత పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమత్ సరోవర్ పథకం కింద చేపట్టిన చెరువుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలన్నారు. ఉపాధి పథకం స్టేట్ కౌన్సిల్ మెంబర్ విశ్వనాధం, పథకం పీడీ గంగా భవాని, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, ఎంపీడీఓ సుగుణమ్మ, టీఎలు, ఎఫ్ఎలు, కూలీలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PALAMANER
(CAMP COURT AT KUPPAM)
A.S.No: 2 OF 2022
O.S.No: 15 OF 2001

BETWEEN:
J.V. Chowdappa. **...Appellant**
AND
The District Collector Chittoor & others. **...Respondents**

SUMMONS TO RESPONDENTS 4 AND 5

To
1.Raja Reddy, aged about 64 years, Contractor, Sindhu Constructions Ltd., Santhipuram Village, Post and Mandal. **(4 Respondent).**
2.Sanjeeva Reddy, aged about 55 years, Contra ctor, D.No: 13-114/2,Ramachandra Road, Kupp am Town, Post and Mandal. **(5 Respondent)**

Please take Summons that J.V. Chowdappa has filed an appeal against you secking for declaration of right and title and consequential relief of permanent in junction in the above matter and the same is posted for your appearance. Therefore the above appeal is stands posted to: 20-02-2023 for your appearance before this honourablecourt in the above appeal. Therefore you are hereby informed through this publication toappear in the above court on: 20-02-2023 at about 10.30 A.M. in person or through lawyer and submit your objections if any without fail. If you fail to appear before this honourable court the suit will be disposed exparte against you.

Place: Kuppam.
Date: 04-02-2023.

//By Order of Court//
SIDDAVATAM NAGARAJA,
R. ANIL KUMAR
Advocates, Kuppam.

IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.NO. 185 OF 2020

Between:
Sri Velagandula Anandam **...Plaintiff**
A N D
Sri P.T. Swaroop **...Defendant**

To,
Sri.P.T.Swaroop,S/o.Gopal Naidu,
H.No:20-35, Nayanampalli, Vavilthota,
Puthalapattu, Chittoor District,
Andhra Pradesh- 517127

NOTICE:

Please take notice that the above named Plaintiff filed the above suit for eviction and recovery of possession & mesne profits/damages vide O.S.No.185 of 2020 on the file of Hon'ble V Senior civil Judge, City Judge, at Hyderabad, You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 21.02.2023 at 10:30 A.M. for your appearance and counter, in default of your appearance the matter will be heard and decided in your absence.

(BY ORDER OF THE COURT)
J.A CHANDRA SEKHAR
VENKATRM N.VALPADASU
ADVOCATES
NO.2-1-65/1, LAXMAREDDY COLONY
UPPAL, HYDERABAD-500039 TS
Mobile No. 9391319282